www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

మంగళవారం 24, సెప్టెంబర్ 2024 పేజీలు: 04



# ఆర్టీసీ సిబ్బందిపై మద్యం ఆరోపణలు నిరాధారం!

- సిబ్బంది మద్యం సేవించలేదు
- బస్సులో లభించని ఆధారాలు
- అంకిత భావం గల సిబ్బందిపై బురద జల్లడం సరికాదు

తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్) -సెప్టెంబర్ 23:

వారంతా అంకితభావం గల ఆర్టీసీ ఉద్యోగులు. సంస్థ అభివృద్ధికై పరితపించే నిజాయితీపరులు. ఉద్యోగ పరంగా ఎన్ని సమస్యలున్నా సంస్థ అభ్యున్నతికి పాటుపడే నిస్వార్థ సేవకులు. అధికారులు మెచ్చిన నికార్సైన ఆర్టీసీ శ్రామికులు. సంస్థను దేవాలయంగా.. బస్సును బతుకునిచ్చేదిగా భావించే తొర్రూరు ఆర్టీసీ డిపో ఉద్యోగులపై మద్యం సేవించారని విష ప్రచారం చేశారు. బస్సులోనే మద్యం సేవించారని నిరాధార ఆరోపణలు చేశారు. ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలనే సంస్థ సూత్రాన్ని ఒంట పట్టించుకున్న ఆర్టీసీ ఉద్యోగులు దాన్ని తూచా తప్పకుండా పాటించడం పరిపాటి. ఆ ప్రయాణికులే సంస్థ ఉద్యోగుల పట్ల నిరాధార ఆరోపణలు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఈ నెల 21న హైదరాబాదులోని ఇందిరా పార్కులో జరిగిన ఆర్టీసీ జే ఏ సీ ఆందోళనలో తొర్రూరు డిపోకు చెందిన పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగిసిన అనంతరం హైదరాబాదు నుంచి తొర్రూరు కు వచ్చే చివరి బస్సులో డిపోకు చెందిన ఉద్యోగులు బయలుదేరారు. ప్రయాణ అలసటలో ఒక కునుకు తీద్దామని చివరి సీట్లలో ఉద్యోగులు కూర్చున్నారు. చివరి సీట్లలో కూర్చోవడం ఏదో పాపంగా భావించిన ఓ ప్రయాణికుడు వారి దగ్గరికి వచ్చి ఉద్యోగులతో వాదనకు దిగాడు. మీరు తాగడం కోసమే మిగతా 2లో..

# దిగజారుడు రాజకీయాలు మానుకో ఎర్రబెల్లి

## ఎర్రబెల్లిపై ఫైర్ అయిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



ఫోకస్ న్యూస్ ప్రతినిధి, సైదులు-సెప్టెంబర్ 23:

దేవురుప్పల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సి రెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు రియల్ మిగతా 2లో..



# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి

తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-సెప్టెంబర్ 23:

తెలంగాణ రాష్ట్రంలో పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, పేదింటికి పెద్ద కొడుకుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నాడని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో తొర్రూరు మండలానికి సంబందించిన 85 మంది లబ్ధిదారులకు రూ.85,09,860 విలువగల కళ్యాణాలక్ష్మి,షాది ముబారక్ చెక్కులను లబ్దిదారులను ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతి పేదవాడికి పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి అర్హులైన పేదలకు న్యాయం జరుగుతుందని, గత ప్రభుత్వాల నాయకులు రాజకీయ కక్ష సాధింపుతో అర్హులైన లబ్ధిదారులకు పథకాలను అడ్డుకున్నారన్నారు. రానున్న కాలంలో పేదల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని, గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ప్రజల కళ్ళల్లో ఆనందం చూడడమే లక్ష్యంగా హామీలు అమలు చేశామన్నారు. గత పాలకులు రాష్ట్రాన్ని అప్పుల ఉబ్బిలో పెట్టడంతో తులం బంగారం అందించలేక పోతున్నామని,వారి దోపిడీని ఎండగట్టి పారదర్శక పాలన అందిస్తామన్నారు.రాష్ట్రంపై బీఆర్ఎస్ మోయలేని భారాన్ని వేసి ప్రజల భవిష్యత్‌ను మిగతా 2లో..



# దిగజారుడు రాజకీయాలు మానుకో ఎర్రబెల్లి




(మొదటిపేజీ తరువాయి..)

ఎస్టేట్ వ్యాపారుల ముసుగులో కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఆరోపణలు చేస్తే కోరుకున్నది లేదని వారు హెచ్చరించారు. తప్పులు చేస్తే ఎవరికైనా శిక్షలు తప్పవన్నారు. అభద్రతా భావంతోనే తప్పుడు ఆరోపణలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై టీఆర్ఎస్ పార్టీ చేస్తుందని ఝాన్సీ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కనుమరుగు అవుతుందనే అభద్రత భావానికి గురవుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నాడు. అని ఎర్రబెల్లి పై ఝాన్సీ రెడ్డి ఫైర్ అయ్యారు. దేవరుప్పుల మండలం చినమదూరు గ్రామంలో గల 80ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారుల లావాదేవీలతో రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మధ్య గొడవలు జరుగుతుంటే ఎలాంటి సంబంధం లేని కాంగ్రెస్ పార్టీ పై నాయకులపై ఆరోపణలు చేయడం మాజీ మంత్రి ఎర్రబెల్లి, బిఆర్ఎస్ పార్టీ నాయకుల విజ్ఞతకే వదిలి వేస్తున్నాం అని ఝాన్సీ రెడ్డి అన్నారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో మేము వచ్చాం అని ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి రెడ్డి అన్నారు. పాలకుర్తి ప్రజల కోసం అమెరికాలో వేలకోట్ల ఆస్తులను వదిలి సప్త సముద్రాలు దాటి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం లో నియోజకవర్గ ప్రజల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసిన మా పై భూ దండాల పేరుతో ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అని ఇలాంటి ఆరోపణలు చేయడం ఎర్రబెల్లికి సరికాదన్నారు. సంపాదన కోసం కాదు ప్రజలకు సేవ చేసేందుకే వచ్చాం కానీ నీ లాగ దోచుకొని దాచుకోవడానికి కాదు ఎర్రబెల్లి అని ఝాన్సీ రెడ్డి యశస్సు రెడ్డి ఎర్రబెల్లి పై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతాన్ని ఎదుగుదలను చూసి ఓర్వలేకనే పాలకుర్తి నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీని అంతం చేయడానికి కంకణం కట్టుకున్నారనే లక్ష్యంతో రుజువులేని ఆరోపణలు చేయడం తగదన్నారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులను అనేక ఇబ్బందులకు గురి చేస్తూ తప్పుడు కేసుల్లో ఇరికించింది వాస్తవం కాదా.. అని ఎర్రబెల్లి నీ ప్రశ్నించారు పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కనసన్నల్లో భూ దందాలకు, మైనింగ్ దందాలకు, ఇసుక మాఫియాలకు పాల్పడింది నిజం కాదా. ఝాన్సీ రెడ్డి ఎర్రబెల్లిపై విరుచుకుపడ్డారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుల దందాలను కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులపై దిగజారుడు విమర్శలకు పాల్పడుతున్నారు. మేం గెలిచిన తర్వాత అన్నీ దందాలు మూతపడటం తో ఇప్పుడు వారి అక్రమ దందాలు సాగకపోవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఆరోపణలు చేస్తున్నారు. ఎవరు తప్పులు చేసినా చట్టపరంగా శిక్షలు తప్పవని స్పష్టం చేస్తున్నా. ప్రజాసేవకే అంకితమై, నిత్యం ప్రజల మధ్య ఉంటూ, ప్రజలకు అండగా ఉంటాం. ప్రజాదారణ చూసి ఓర్వలేకనే జీర్ణించుకోకుండా నిరాధారణమైన ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రుజువులేని నిరాధారణమైన ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం. ఉరికించి తరిమేస్తం.

**బిఆర్ఎస్ పార్టీ నాయకుల భరతం పడతాం.**

పాలకుర్తి నియోజకవర్గం తో పాటు ఉమ్మడి జిల్లాలో భూదందాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్పడ్డాడు, ఇప్పుడు పాలకుర్తి నియోజకవర్గం లో నీతులు పలుకుతున్నావ్. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమాలకు సహకరించాలి తప్ప దిగజారుడు, నిరాధారణమైన ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోము. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు చావు దెబ్బ కొట్టిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావులు మార్పు రాలేదు. మా కుటుంబాన్ని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అనేక ఇబ్బందులకు గురి చేసిన, పౌరసత్వాన్ని రాకుండా అడ్డుకున్న ఆ రొజు ఝాన్సి రెడ్డి మొక్కవోని దీక్షతో నన్ను నిలబెట్టి పాలకుర్తి నియోజకవర్గంలో విజయం సాధించి ప్రజలకు సేవ చేసేందుకే దృఢ సంకల్పంతో ముందుకు సాగుచున్నారని తెలిపారు. ఎర్రబెల్లి కుట్రలను, జిమ్మిక్కులను పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు, ఇక నీ దుఃఖానం బంద్. ఎప్పటికప్పుడు నీ పగటి వేషాలను తిప్పికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలుసుకో అని ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి మరియు ఝాన్సీ రెడ్డి ఎర్రబెల్లి ఫైర్ ఆయ్యారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించిన బిజెపి చిలుక నగర్ డివిజన్ అధ్యక్షుడు గోనె శ్రీకాంత్

**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:**

చిలకనగర్ డివిజన్ ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ప్రధాన సమస్య ఉపాధ్యాయుల కొరత గురించి బిజెపి చిలుక నగర్ డివిజన్ అధ్యక్షుడు గోనె శ్రీకాంత్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు. చిలుకానగర్ ప్రభుత్వ పాఠ శాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని చివరి సంవత్సరం 10వ తరగతి పరీక్షలో ఉత్తీర్ణత సాధించలేకపోయారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని వెంటనే చిలుక నగర్ ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన ఉపాధ్యాయులను కేటాయించాలని కోరారు. అదేవిధంగా జిల్లా జాయింట్ కలెక్టర్‌కి సమస్యను వివరించారు. దీనికి స్పందించిన జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి వెంటనే డిఈఓ విజయ కుమారితో మాట్లాడారు. ఈ సందర్భంగా డీఈఓ రెండు వారాల్లో ఇంగ్లీష్, సైన్స్ సబ్జెక్టు టీచర్లను నియమిస్తామన్నారని గోనె శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కావాలి నరసింహ ముదిరాజ్, రాచకొండ శివకుమార్, విన య్ రెడ్డి, దప్పు దత్త సాయి, మడిపడిగే శ్రీనివాస్, కొట్టం ఉపేందర్ రెడ్డి, రామకృష్ణ గౌడ్, పోలోజు శ్రీనివాస చారి, పెరుమాళ్ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సిబ్బందిపై 'మద్యం' ఆరోపణలు నిరాధారం!

(మొదటిపేజీ తరువాయి..)

చివరి సీట్లలో కూర్చున్నారని ఒకసారి... అసలు మీరు ఇప్పుడు తాగుతున్నారని మరోసారి నిరాధార ఆరోపణలు చేశాడు. అదంతా ఏమీ లేదని ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ మర్యాదతో ప్రయాణికునికి వివరించారు. వారంతా ఆర్టీసీ జేఏసీ ఆందోళనలో పాల్గొని వస్తున్నారని, వారు డ్యూటీలో లేరని చెప్పినా కూడా వినకుండా ఫోన్లో వీడియో తీసి సిబ్బందిని బెదిరింపులకు గురి చేశాడు.

**ఆరోపణలపై విచారణ..:** ప్రయాణికుడు చేసిన ఆరోపణలు, చిత్రీకరించిన వీడియోలను ఆర్టీసీ అధికారులు పరిశీలించారు. బస్సులో సిబ్బంది మద్యం సేవించారన్న ఆరోపణల నేపథ్యంలో బస్సు లోపల క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ పరిశీలనలో ఎలాంటి మద్యం ఆనవాళ్లు కనిపించలేదు. ఆర్టీసీ సిబ్బంది వ్యవహార శైలి పై సైతం ఆరా తీయగా ... వారంతా అంకితభావంతో పనిచేసే ఉద్యోగులేనని విచారణలో తేలింది. గత మూడు దశాబ్దాలుగా సంస్థ అభివృద్ధికి పాటుపడుతున్న విషయాన్ని అధికారులు గుర్తించారు. వారిపై చేసిన ఆరోపణలను ఆర్టీసీ సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. ఎక్కడా ఎలాంటి మచ్చలేని ఉద్యోగులను రోడ్డున పడేసేలా ఆరోపణలు చేయవద్దని సూచించారు. సంస్థ అభివృద్ధికి పాటుపడి పలుమార్లు అవార్డులు అందుకున్న ఉద్యోగులను కించపరిచేలా వీడియోలు తీసి వారి పరువును బజారుపాలు చేసే చర్యలు సరికాదని పేర్కొన్నారు.




## పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి..)



ప్రశ్నార్థకం చేసిందన్నారు. త్వరలోనే కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటుగా తులం బంగారం అందిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలతో నిరుపేదలు లబ్ధి పొందుతున్నారని, 10 సంవత్సరాల కాలంలో రేషన్ కార్డు రాలేదని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో త్వరలోనే రేషన్ కార్డులు వస్తాయన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన వారందరికీ అందే విధంగా అధికారులు,నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో నర్సింగారావు, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,రూరల్ డెవలప్మెంట్ కమిటీ డైరెక్టర్ వెంకటనారాయణ గౌడ్,వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మాజీ మండల అధ్యక్షుడు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, నాయకులు విజయపాల్ రెడ్డి, అనుమాండ్ల నరేందర్ రెడ్డి, తూనం శ్రావణ్ కుమార్, దీకొండ శ్రీనివాస్, ప్రతి కంఠం దేవేందర్ రాజు, జాటోతు రవి తదితరులు పాల్గొన్నారు.



## దళిత జర్నలిస్ట్ చైతన్య సదస్సును జయప్రదం చేద్దాం

- సదస్సుకు హాజరుకావాలని కార్పొరేటర్‌కు ఆహ్వాన పత్రిక

**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్‌పల్లి కంటోన్మెంట్-సెప్టెంబర్ 23:**

దళిత జర్నలిస్టుల సమస్యలపై ఈనెల 27 రవీంద్ర భారతిలో, దళిత జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమానికి హాజరుకావాలని, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ కు ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందాని, ఫోరం హైదరాబాద్ అధ్యక్షుడు దొమ్మాటీ శివకుమార్ తెలిపారు. ఈ యొక్క కార్యక్రమానికి హాజరవుతానని ముద్దం నరసింహ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టు ఫోరం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి మీసాల ఎల్లేష్, గౌరవ అధ్యక్షులు బాబురావు, కార్యవర్గ సభ్యులు రాయుడు, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## శేరిలింగంపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకుల కార్యకర్తల సమావేశం

**ఫోకస్ న్యూస్, శేరిలింగంపల్లి-(సెప్టెంబర్ 23):**

శేరిలింగంపల్లి ముఖ్య నాయకులకు కార్యకర్తలకు మరియు బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు రేపు జరగబోయే. 24- 09-2024 న ఉదయం 10:30 గంటలకు తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సిరిసిల్ల శాసనసభ్యులు బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రా మారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ భవన్‌లో శేరిలిం గంపల్లి ముఖ్య నాయకుల విస్తృతస్థాయి సమా వేశం జరపాలని నిర్ణయించుకున్నారు శేరిలింగం పల్లి ముఖ్య నాయకులు కార్యకర్తలు బి ఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో రేపు ఉదయం 10:30 గంటలకు బి ఆర్ ఎస్ భవన్ కు రాగలరని వారు పిలుపునిచ్చారు బి ఆర్ ఎస్ నాయకులు మిద్దెల మల్లారెడ్డి, నిమ్మల శేఖర్ గౌడ్, జనార్ధన్ గౌడ్, రాజు యాదవ్, ఉమేష్, పద్మనాభం, ఈ సమావేశంలో పాల్గొన్నారు.




## అచ్చంపేట గురుకుల ప్రిన్సిపాల్ అంజయ్యను సన్మానించిన నాగర్ కర్నూల్ జిల్లా స్వేరోస్

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)- ఆర్.భరత్ సెప్టెంబర్ 23:**

ఈరోజు నాగర్ కర్నూల్ జిల్లా స్వేరోస్ నాయకులు అచ్చంపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ అంజయ్య ని మర్యాదకు పూర్వకంగా కలిసి సన్మానం చేశారు.. ఈ సందర్భంగా విస్డం లీగ్ రాష్ట్ర అధ్యక్షులు అరకంటి మల్లయ్య మాట్లాడుతూ రానున్న మహాత్మా గాంధీ గారి 155వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని రేపు నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అంజయ్య కి తెలియజేశారు,అచ్చంపేట గురుకుల పాఠశాల కళాశాల నుండి పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొనేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా స్వేరోస్ ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్, జాయింట్ సెక్రెటరీ మబ్బు రాము, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# హరిపిరాల విద్యార్థికి 'జెఎన్‌టియూ ఫైన్ ఆర్ట్స్'లో సీటు

- యూనివర్సిటీ మూడవ ర్యాంక్ సాధించిన బోగ సాయికుమార్
- బొగ సాయి కుమారును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, గ్రామస్తులు

**తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-సెప్టెంబర్ 23:**

మండలం కేంద్రం లోని హరిపిరాల గ్రామానికి చెందిన బోగ సాయికుమార్ హైదరాబాద్ జెఎన్టియూ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో యానిమేషన్ (వి ఎఫ్ ఎక్స) విభాగంలో యూనివర్సిటీ మూడవ ర్యాంకు సాధించాడు. సాయికుమార్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో 2022లో పదవ తరగతి పూర్తి చేయగ. కరుణాపురం గురుకులంలో ఇంటర్మీడియట్ చదివాడు, ఈ సందర్భంగా సోమవారం పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థి బోగసాయి కుమార్ ను, పాఠశాల డ్రాయింగ్ మాస్టర్ నిమ్మల రవి ని ఘనంగా సన్మానించారు. అనంతరం హెచ్ఎం బి. వెంకటేశ్వం ✓రావు మాట్లాడుతూ... సాయికుమార్ పాఠశాల స్థాయి నుండే చిత్రలేఖనం లో మంచి ప్రతిభ చూపేవాడని, జాతీయస్థాయి అవార్డు కూడా వచ్చిందన్నారు. డ్రాయింగ్ మాస్టర్ నిమ్మల రవి ప్రోత్సాహంతో ఫైన్ ఆర్ట్స్ లో సీటు పొందినట్లు విద్యార్థి సాయికుమార్ తెలిపారు. అనంతరం నిమ్మల రవి మాట్లాడుతూ గతంలో పాఠశాల లో చదివిన విద్యార్థులు చిన్న వెంకటేష్, తలారి శ్రీకాంత్, సంజయ్ లు మాస్టర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ చదువుతూ ఉన్నత స్థాయికి ఎదిగినట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు పెయింటింగ్ లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, సుధాకరా చారి, మధుకర్, రాజేశ్వర్, కుమార్, సంపత్, శంకర్, సంపత్ కుమార్, రవీందర్, తస్లీమా సుల్తానా, మహేందర్, చంద్రప్రకాష్, ఆంజనేయులు, రాజు , విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## కార్యకర్తలకు ఎల్లవేళల తోడు ఉంటా

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్**

**పెద్దవంగర, ఫోకస్ న్యూస్ ప్రతినిది సైదులు-సెప్టెంబర్ 23:**

పెద్దవంగర మండల కేంద్రంలోని కోరిపల్లి గ్రామంలో మహంకాళి వెంకటమ్మ 75 అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయిన విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ వారి కుటుంబాన్ని పరామర్శించారు అనంతరం వారు మాట్లాడుతూ వెంకటమ్మ చనిపోయిన విషయాన్ని తెలుసుకొని నేను చాలా బాధపడ్డాను వారి కుమారులైన యాకన్న ప్రభాకర్ లను పరామర్శించి ఓదార్చారు వారికి ఎల్లవేళలా తోడుగా ఉంటానన్నారు. కోరిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ అయిన మాజీ ఎంపీటీసీ ఎర్ర వెంకన్న రోడ్డు ప్రమాదంలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇంటికి వచ్చిన విషయాన్ని తెలుసు కున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయా కర్ వారిని పరామర్శించారు వారికి ఎల్లవేళలా తోడుగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు గ్రామ ముఖ్య నాయకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు సెప్టెంబర్ 23**

జనగామ జిల్లాపాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామానికి చెందిన, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లారాయిని తోరూర్ మాజీ %ూాజూ% ఛైర్మన్ కూస భాస్కర్ రెడ్డి,తండ్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూసా కొమురయ్య నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ నిన్న మరణించాడు. విషయం తెలుసుకున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకండ్ల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, పాలకుర్తి మాజీ సర్పంచ్ గంగు కృష్ణమూర్తి, నేడు వారి ఇంటికి వెళ్లి మృతుడి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారి వెంట, ఓబీసీ సెల్ రాష్ట్ర కన్వీనర్ పులి గణేష్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిర్రు సోమేశ్వర్, దేవస్థానం మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి, మండల ఎస్సీ బీసీ సెల్ అధ్యక్షులు గాదెపాక భాస్కర్, బైకాని ఐలేష్ గౌడ్, శాతపురం గ్రామ మాజీ సర్పంచ్ పసులాది వెంకటేష్, సీనియర్ నాయకులు లోనే శ్రీనివాస్, చిలువేరు సంపత్, కడుదుల ప్రభాకర్, పసులాది యాక స్వామి, పసులాది ఎల్లయ్య , తదితరులు న్నారు.



